


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


బుధవారం 8 జనవరి 2025


## అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష గొప్పది

### మన భాషను మనం గౌరవించుకుందాం : మెదక్ ఎంపీ రఘునందన్ రావు






మిగతా 5లో


## 15 ఎకరాల టీజీఐఐసీ భూమికి రాజకీయ గ్రహణం






- ✦ అనుమతులివ్వరు - మ్యుటేషన్ చేయరు
- ✦ హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు
- ✦ కోర్టు దేశాలు బేఖాతర్
- ✦ అనుమతులకు నిరాకరిస్తున్న అధికారులు
- ✦ టీజీఐఐసీ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు


మిగతా 4లో


## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 8లో


- ◆ తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులులతో కలెక్టర్ సమీక్ష.
- ◆ గ్రామాలలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి.
- ◆ అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు .
- ◆ ఫిర్యాదులు రాకకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి.
- ◆ కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో బస్తీ దావఖానా, అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేయాలి.

## పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలి



### ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మిగతా 8లో


## రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





-

రహదారి భద్రత సమిష్టి బాధ్యత - రోడ్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి - రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి :జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్


మిగతా 5లో

## రోడ్డు నిబంధనల గురించి పాటల ద్వారా అవగాహన కల్పించిన చేర్యాల సీఐ శ్రీను

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా చేర్యాల మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు.



అతివేగము రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. లితెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్, సీట్ బెల్ట్, అధిక వేగము, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, తదితర అంశాల గురించి పాటల రూపంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు.

## త్వరలో సీతారామచంద్రస్వామి ఉత్సవాలు, డ్రైనేజీ కుంగిపోయి సిసి రోడ్డు గోతులు

**- ఇలా ఉంటే దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు కష్టమే**

**- అంగడి బజార్ నుండి రామాలయ ప్రధాన సిసి రోడ్డు దుస్థితి**

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పరిపాలన పడకేసినట్టు కనబడుతుంది. పలు రకాల సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ అధికారుల పైన వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. గత 8సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు కూడా నాణ్యత లోపం వల్ల కుంగి పోవడం తో నిత్యం రద్దీగా ఉండే దారిలో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇక మండల కేంద్రంలోని అత్యంత ప్రాచీనమైన



సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే ఏప్రిల్ 6 నుండి కళ్యాణ మహోత్సవం జరగనుంది. 9 నాడు ఉత్సవాలకు దేవత విగ్రహాల ఊరేగింపులు జరిగే ఈ ప్రధాన దారి లో డ్రైనేజీ కుంగిపోయి సిసి రోడ్డు కూడా కుంగిపోయి గోతుల మరియు అంగడి బజార్ నుండి రామాలయం సిసి రోడ్డు గుంతల మయం,పరిస్థితి ప్రత్యక్షంగా రోజు చూస్తున్నాం నిత్యం



ఎంతో మంది ప్రజలు ఈ దారిలో వెళ్తున్నారు. అయినా కూడా ప్రజల సమస్యలు పట్టవు అన్నట్టుగా స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే త్వరలో సీతారామచంద్రస్వామి కళ్యాణం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు ఇట్టి సందర్భంగా భక్తుల రాకపోకలు విపరీతంగా తాకిడి ఉంటుంది. అలాగే ఉత్సవ విగ్రహాల ఊరేగింపు తో పాటు పల్లకి సేవ కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అటువంటి సమయంలో రోడ్డు ఈ విధంగా ఉంటే అటు భక్తులకు గాని ఇటు కార్యక్రమానికి విచ్చేసే అధికారులకు గాని జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. అని చెప్పి స్థానిక ప్రజలు నిరసిస్తున్న వాయనం నెలకొంది. సర్పంచి లేకపాలన స్తంభించింది. ఇకనైనా సమస్యలతో మాకేంది. అనుకోకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## చేర్యాలలో రైతు భరోసా సంబరాలు

చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతు భరోసా సంబరాలు. చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చేర్యాల మండల పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి దాసరి శ్రీకాంత్ సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి గారు మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, డిసిసి సహాయ కార్యదర్శి మంచాల చిరంజీవులు కొమురవెల్లి ఆలయ మాజీ ఛైర్మెన్ ఆడేపు చంద్రయ్య ముస్త్యాల కిష్టయ్య కౌన్సిలర్లు చెవిటి లింగం ఆడేపు నరేందర్ తుమ్మలపల్లి సంజీవులు ముస్త్యాల యాదగిరి నామినేటెడ్ డైరెక్టర్లు పాల లక్ష్మి నారాయణ తడక లింగం మామిడాల నాగరాజు అల్లం శ్రీనివాస్ బైతి శ్రీను బైరగోని భాను గౌడ్ సీనియర్ నాయకులు ఎండీ జహిరోద్దిన్, కాశెట్టి ఉపేందర్ పచ్చిమడ్ల వెంకటయ్య. పొతుగంటి ప్రసాద్ అంబాల బుచ్చి రాములు అంబాల శ్రీనివాస్ వెలుగల రఘువీర్ కాటం శ్రీనివాస్ కొలుపుల యాదగిరి బందిగ రాకేష్ అందె నాని కార్క సంతోష్



రెడ్డి అల్లం రవి బుడిగే వెంకటేష్ రమేష్ నీలం సన్నీ భూమని బాలరాజు ఆరుట్ల వినీత్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి తోళ్ళ రాజేశ్వరి రేకులపల్లి విజయలక్ష్మి సందింటి లక్ష్మి, నీలం చింటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టియు నిరంతర కృషి.. మెదక్ జిల్లా ఎస్ టి యు అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీ నిరంతరం కృషి చేస్తుందని మెదక్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్.. ప్రధాన కార్యదర్శి పోచయ్య లు అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టీ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు బి శ్రీనివాస్.. మండల విద్యాధికారి వెంకటేశం చేతుల మీదుగా ఎస్ టి యు నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ సంఘం ఉద్యమాల ద్వారానే పోరాటాలు కొనసాగిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు నందయ్యగారి శ్రీనివాస్.. బాధ్యులు రాధా కిషన్ కుమార్ అశోక్ రెడ్డి ఆనంద్ వెంకట్ శేఖర్ గౌడ్ అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన బి ఆర్ ఎస్ నాయకులు

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బీస సుగుణ నిరుపేద కుటుంబానికి బి ఆర్ ఎస్. నాయకులు దుర్గారెడ్డి, పోలా నవీన్ కుమార్ ఆర్థిక అందజేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ తమకు తోచినంత నిరుపేదలకు సహాయం చేయాలనుకున్నం అందులో భాగంగానే ఈ రోజు బాధితులకు అంత్యక్రియల నిమిత్తం డబ్బు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సందీప్ కుమార్, రమేష్, ఎక్స్ఎంపీటీసీ గొర్రె రవి, హరీష్, రాజు, మలికార్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అలరించిన ముగ్గుల పోటీలు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరిని అలరించాయి... విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలని కోరుతూ వివిధ రకాల ఆకృతులతో అందంగా ముగ్గులను వేశారు.. ముగ్గులలో విద్యార్థులు వేసిన రంగులు తో పాటు ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం.. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మిత్ర బృందం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన 2005-2006 బ్యాచ్ పదవ తరగతి మిత్రుడు గొల్ల స్వామి ఇటీవల అకస్మాత్తుగా కరెంట్ షాక్ తో చనిపోవడం జరిగింది. మృతుని కూతురి పేరు మీద ప్రధానమంత్రి సుకన్య- సమృద్ధి యోజన ఖాతా తీసి 41,000 రూపాయలు జమ చేసి మా పదవ తరగతి (2005-06) మిత్రులందరం కలసి బాధిత కుటుంబ సభ్యులకు మంగళ వారం రోజున ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మిత్రులు దేవరాజు,నరేష్, యాదలింగం, స్వామి, కుమార్,నాగరాజు, పర్శరాములు,ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణి

**దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి**



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గం సి ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామానికి చెందిన కే బాలయ్య కు 20,000/- రూపాయల చెక్కును దుంపలపల్లి వార్డుకు చెందిన ధర్మారెడ్డి హైమావతికి 50.000/- రూపాయల చెక్కులను లబ్దిదారులకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీ రామ్ నరేందర్ 20 వార్డు ఇన్చార్జి ఐరన్ సాయి తేజ గౌడ్ భూపతి రాజేష్ జోగురాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చేసే ముందు బిఆర్ఎస్ ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేది

**- ఎకరానికి రైతు భరోసా 12 వేల రూపాయలు ఇవ్వడం సంతోషదాయకం..**
**- దుబ్బాక నియోజకవర్గం లోని పిల్ల కాలువల గురించి పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని..**
**- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం..**
**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్..**

అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని తెలిపారు. రైతులకు గౌరవ ముఖ్యమంత్రి రైతు భరోసా కింద ఎకరానికి 12,000 ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఇవ్వడం హర్షించేదగ్గ విషయమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన ఆర్థిక విధ్వంసం ద్వారానే ఈరోజు రైతులకు 15000 కాకుండా 12000 రూపాయలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో సంపదను సృష్టించి పేదలకు పంచడానికి ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల భాగస్వామ్యంతో మల్లన్న సాగర్ ను నిర్మిస్తే ఇక్కడి ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వడానికి గత ప్రభుత్వం కాలువలు తీయలేని అసమర్థులని అలాగే పక్కనున్న సిద్దిపేట సిరిసిల్ల నియోజకవర్గాలకు ప్రధాన కాలువల ద్వారా నీళ్లు తీసుకుపోయి అక్కడ పిల్ల కాలువలను కూడా పూర్తిచేసి నీరు అందించిన చరిత్ర మరిచిపోయిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ రోజు దుబ్బాక పిల్ల కాలువలు గుర్తుకు రావడం హాస్యాస్పదమని తెలిపారు. రైతులు ఎవరు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు.



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని తెలిపారు. గతంలో ఇక్కడ ప్రాంత రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని స్వయంగా అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పి ఇవ్వలేరని రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక రైతాంగానికి ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దుజి ప్రభాకర్ చారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కడవెరుగు నాగరాజు ఉప్పరి యాదగిర మధుగని వెంకట్ యాదవ్ బోయిని పరశురాములు ధ్యావర మైపాల్ యాదవ్ గౌరిమిండ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం

# ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలుస్తాం : జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్



చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలసి ఈ ప్రాంత ఆకాంక్షా, ఆవశ్యకతను తెలియజేస్తామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారణి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో డా.పరమేశ్వర్ మాట్లాడుతూ.. గత నెలలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన సందర్భంలో డివిజన్ ఏర్పాటు కు కలెక్టర్ అనుకూలమైన వైఖరి చెప్పడం వల్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా ఈనెల 20తర్వాత మంత్రుల బృందంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను కలుడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, కొమ్ము నర్సింగ రావు, దాసరి శ్రీకాంత్, మేక మల్లేశం, మంజె మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, సుందరగిరి భాస్కర్, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల రాజు, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, ఎండీ. జహురద్దీన్, గూడ రాజిరెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, మోకు ఉదయ్ రెడ్డి, కురారం బాల నర్సయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లి చంద్రం, వెంకటాద్రి, ఆరుట్ల వినిత్, జిల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి: జిల్లా విద్యాధికారి రాధా కిషన్



కౌడిపల్లి మేజర్ న్యూస్: విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని, వారి సంఖ్యను పెంచి ఉన్నత పాఠశాల గా పేరు తీసుకురావాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను మంగళవారం నాడు అస్మికంగా సందర్శించారు. అనంతరం బాలికల మధ్యాహ్న భోజన శాలను పరిశీలించి వారు మెనూ ప్రకారమే నిర్వహిస్తున్నట్లు అన్నారు. అలాగే విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని, విద్యార్థులు చదవడం వ్రాయడం పైన కూడా దృష్టిని సారించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పేద ప్రజలకు వరంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామాయంపేట మేజర్ న్యూస్: పేద ప్రజలకు వరంగా సీఎం ఆర్ఎఫ్ నిరుపేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే స్వామి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామానికి చెందిన కుమ్మడి జీవన్ రెడ్డికి 36వేల రూపాయలు సౌద స్వామికి 58వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి ద్వారా ప్రమాదాలు జరిగిన బాధిత కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు సహకారంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిని బాలరాజు, చాకలి నాగరాజు, పిట్ల ఆంజనేయులు ఉన్నారు.



# సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర ప్రశంసనీయం

**ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్**

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు కీలక పాత్ర వహిస్తున్నాయని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ అన్నారు.మంగళవారం కాజిపల్లి గ్రామంలో నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకమైంది అన్నారు. ఈ క్రమంలో సూర్య దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారంలో నిలుస్తుందని ప్రశంసించారు.కార్యక్రమంలో ఉమ్మడి మండలాల నేటి దినపత్రిక సూర్య జర్నలిస్ట్ చంద్రశేఖర్,ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి శిక్షణకీ ఎంపిక అయిన రాదారి నాగరాజు



దుబ్బాక ఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని తెలంగాణా ఆదర్శ పాఠశాల లచ్చపేట పోస్ట్ గ్రాడ్యుయేట్ (పొలిటికల్ సైన్స్)టీచర్ గా పనిచేస్తున్న రాదారి నాగరాజు ఈ నెల 8 నుండి 28 తేది వరకు ఢిల్లీ సి సి ఇ అర్ టి లో జరుగుతున్న జాతీయ విద్యా విధానం 2020 పై శిక్షణకు హాజరు అవుతున్నట్లు. ఎస్ సి ఇ అర్ టి డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు తెలంగాణా రాష్టం నుండి 10 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు ఈ శిక్షణ లో ఎన్ ఈ పి 2020 లో భాగంగా నూతన విద్యావిధానంలో వస్తున్న మార్పుల గూర్చి శిక్షణ ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు ఈ సందర్బంగా ఢిల్లీ లోని పాఠశాలల పనితీరు అంశాలపై శిక్షణ వుంటుందని తెలిపారు.

## పోచమ్మ ఆలయ స్లాబు పనులు పరిశీలించిన మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు పోచమ్మబస్తీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ స్లాబు పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు.నిర్ణీత వ్యవధిలో గుడి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హనుమంత్ రెడ్డి, నాయకులు బి. జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సాయి కిరణ్ కుమార్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కె.రాజి రెడ్డి,కృష్ణ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

# 15 ఎకరాల టీజీఐఐసీ భూమికి రాజకీయ గ్రహణం

✦ అనుమతులివ్వరు - మ్యుటేషన్ చేయరు ✦ హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు

✦ కోర్టు ఆదేశాలు బేఖాతర్ ✦ అనుమతులకు నిరాకరిస్తున్న అధికారులు ✦ టీజీఐఐసీ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు




ఎంఎస్ శ్రీనిధి ఇండస్ట్రీస్ కు చెందిన భూమిలో ఏర్పాటు చేసిని టీజీఐఐసీ బోర్డు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఒకనాడు వందలు, వేల కోట్లు పెట్టుబడి పెడదామని పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చినా అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగాల్సిన పరిస్థితి. తమ వద్ద పెట్టుబడులు పెట్టండంటూ గత ప్రభుత్వం పారిశ్రామిక అనుమతులు సులభతరం చేసే దిశగా టీఎస్ఐపాస్ ప్రారంభించింది. టీఎస్ఐపాస్ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రాజెక్టు అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం) పేరు ప్రపంచ పారిశ్రామిక రంగంలో తెలంగాణాను అగ్రగామిగా నిలిచిందని సగర్వంగా చెప్పుకున్న అప్పటి తెలంగాణ ప్రభుత్వం టీజీఐఐసీలో పేరుకుపోయిన అవినీతి తిమింగలాలను మాత్రం అలాగే వదిలేసింది. ఈ నేపథ్యంలో పారిశ్రామికవేత్తలు ఇప్పటికీ అనుమతుల కోసం టీజీఐఐసీ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. తాజాగా పటాన్ చెరు పారిశ్రామిక వాడ ఫేస్ టు లో పరిశ్రమ స్థాపన కోసం 15 ఎకరాలు కొనుగోలు చేసిన ఓ పారిశ్రామికవేత్తకు టీజీఐఐసీ అధికారుల వేధింపులు మొదలయ్యాయి. పటాన్ చెరు ఐడీఏ ఫేజ్- 2 లో 833, 834, 836, 837, 838 సర్వే నంబర్లలో లక్ష్మీ క్లే, సాయి ఆటోమేటిక్ బ్రిక్స్ లకు చెందిన 25.14 ఎకరాల భూమిని 17 జూలై , 1993 వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎఫ్ సీ) నుండి ఆక్షన్ ద్వారా ఎంఎస్ లైట్ క్రియేట్ కనస్ట్రక్షన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ కొనుగోలు చేసింది. తరువాత వీరి నుండి ఎంఎస్ శ్రీనిధి ఇండస్ట్రీస్ యాజమాన్యం 11 మే 2006లో 15.04 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇందు నిమిత్తం అప్పట్లో ఏపీఐఐసీ 3 ఫిబ్రవరి 2006 వ తేదీన సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కు 15.14 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయాల్సిందిగా ఎన్వోసీ కూడా అందజేసింది.అనంతరం మ్యుటేషన్ కోసం పటాన్ చెరు టీజీఐఐసీ కార్యాలయం గడప తొక్కిన ఎంఎస్ శ్రీనిధి ఇండస్ట్రీస్ యాజమాన్యానికి అప్పటి జోనల్ మేనేజర్ దరఖాస్తు సక్రమంగా సమర్పించాలని చెప్పడంతో సదరు శ్రీనిధి యజమాన్యానికి విషయం అర్థం కాలేదు. అనంతరం మరో సారి మ్యుటేషన్ కోసం పటాన్ చెరు టీజీఐఐసి కార్యాలయంలో సంప్రదించగా పై అధికారులతో మాట్లాడుకోవాలని సూచించారని శ్రీనిధి యజమాన్యం తెలిపింది. తాము హైదరాబాద్ టీజీఐఐసి ప్రధాన కార్యాలయంలో సంప్రదించగా అక్కడ కూడా పై వాళ్ళతో మాట్లాడుకోమని సమాధానం వచ్చిందని, అక్కడ పై వాళ్ళు ఎవరో తమకు అర్థం కాలేదని శ్రీనిధి యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు గత సంవత్సరం 29 మే నెలలో తమ భూమి రక్షణ కోసం బేస్మెట్, ఫెన్సింగ్ నిర్మించదలిచామని వీటికి టీజీఐఐసీ అనుమతులకు దరఖాస్తు చేసామని టీజీ ఐఐసీ నుంచి స్పందన కరువు అవడం, పైగా పలుమార్లు టీజీఐఐసి సిబ్బంది సంబంధిత భూమిలోకి ప్రవేశించి శ్రీనిధి యజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేయటంతోపాటు తమ భూమిలో ఈ భూమి టీజి ఐఐసికి చెందినది అంటూ బోర్డు ఏర్పాటు చేయడం విచిత్రమని శ్రీనిధి యాజమాన్యం తెలిపింది. దీంతో హైకోర్టును ఆశ్రయించింది. టీజీ ఐఐసీ తరపు న్యాయవాది తాము ఎటువంటి ఇబ్బందులు కల్పించడం లేదని హైకోర్టులో చెప్పడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ 11, 18 తేదీలలో జోనల్ మేనేజర్ తన సిబ్బందితో వచ్చి ప్రహరీని కూల్చివేయడం, ఈ విషయంలో జోనల్ మేనేజర్ అత్యుత్సాహం చూపడంతో శ్రీనిధి సంస్థ యజమానులు జిల్లా కలెక్టర్, ఎస్పీకి సైతం ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ కార్యాలయంలో టిజిఐఐసీ ప్రతినిధిని అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉండి హైకోర్టు ఆదేశాలు ఉండగా ఎందుకు ప్రశ్నించడం జరిగింది. పటాన్చెరు పోలీస్ స్టేషన్ లో శ్రీనిధి ప్రతినిధులు సమర్పించిన డాక్యుమెంట్లు నిశితంగా పరిశీలించిన అధికారులు అన్ని సక్రమంగానే ఉన్నాయని, కోర్టు ఆదేశాలుండగా ఎలా కూలగొట్టారని కోలగొట్టే సమయంలో తమని ప్రొటెక్షన్ అడిగిన టీజీఐఐసి అధికారులు తాము రాకుండానే కూలగొట్టడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించినట్టు సమాచారం. కాగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిందిగా టీజీఐఐసి అధికారులను పటాన్చెరు పోలీసులు, శ్రీనిధి ప్రతినిధులు కోరినా లంచ్ తర్వాత వస్తామని



కూల్చివేతల్లో స్వయంగా పాల్గొన్న టీజీబజనీ అధికారులు కూల్చివేతల్లో స్వయంగా పాల్గొన్న టీజీబజనీ అధికారులు

చెప్పి రాకపోవడం గమనార్హం. కాగా రాజకీయ ఒత్తడి ఉందని పలువురు చెప్పడం వెనుక చీకట్లో ఉన్న ఆ రాజకీయ నేత ఎవరో చెప్పాలని శ్రీనిధి సంస్థ యజమానులు ప్రశ్నిస్తున్నారు. తమకు మ్యుటేషన్ పూర్తయి అనుమతులు లభిస్తే ఈపాటికి తాము స్థాపించిన పరిశ్రమ ద్వారా పలువురు స్థానికులకు ఉపాధి లభించేదని శ్రీనిధి యాజమాన్యం తెలిపింది. పరిశ్రమల స్థాపన కోసం ముందుకు వచ్చే వారిని ఈ విధంగా సతాయిస్తే భవిష్యత్తులో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇంకెవరు ముందుకు రారని ఈ సందర్భంగా వారు వాపోయారు. బేస్మెట్, ఫెన్సింగ్ విషయంలో టిజిఐఐసి అనుమతులు ఇవ్వకపోగా, శ్రీనిధి యజమాన్య స్థలంలోకి ప్రవేశించి ఇబ్బందులకు గురి చేయవద్దని హైకోర్టు చెప్పినా అధికారులు తమ వైఖరి విడనాడకుండా యధాతథంగా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పూర్తి ఆధారాలతో తాము హైకోర్టుకు జరిగిన విషయాన్ని వివరిస్తామని ఇందుకోసం భవిష్యత్తులో వారు కోర్టు బోనులో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాగా మ-రోమారు బేస్మెంట్, ఫెన్సింగ్ లను కూల్చివేయాల్సిందిగా హైదరాబాద్ ప్రధాన కార్యాలయం నుంచి స్థానిక అధికారులకు ఆదేశాలు అందినట్టు తెలిసింది. కానీ ఇందుకు స్థానిక అధికారులు నిరాకరించారని కోర్టు ఉత్తర్వులు ఉన్నందున తాము ముందుకు వెళ్లలేమని ప్రధాన కార్యాలయం నుంచి ఎవరైనా వస్తే తాము వెనకాల ఉంటామని చెప్పినట్లు సమాచారం.



టీజీఐఐసీ జోనల్ కమిషనర్ రతన్ రాథోడ్

పటాన్చెరు టిజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్ ను వివరణ కోరగా 120 ఎకరాలు అప్పటి ఏపీఐఐసీ విక్రయించగా 25 ఎకరాలకు మాత్రమేడబ్బు చెల్లించారన్నారు. డబ్బు చెల్లించని మిగతా భూమి కేటాయింపులు రద్దు చేశామని ఈ మేరకు సుప్రీంకోర్టులో కూడా కేసు గెలిచామన్నారు. కాగా శ్రీనిధికి సంబంధించిన భూమి విషయంలో సబ్ డివిజన్ చేసుకోవాలని అందుకే అభ్యంతరం తెలుపుతున్నామని తెలిపారు. కాగా 2006లోనే ఈ భూమికి సబ్ డివిజన్ అయ్యింది కదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు మళ్లీ సబ్ డివిజన్ చేసుకోవాలని చెప్పడం గమనార్హం. గతంలో శ్రీనిధి యజమాన్యానికి ఎన్వోసి ఎలా ఇచ్చారని ప్రశ్నించగా అప్పట్లో అధికారుల తప్పిదం అని ఆయన పరో క్షంగా అంగీకరించారు. శ్రీనిధి యజమాన్యం భూమిపై అందరి దృష్టి ఉందని చెబుతూనే మాపై ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేదని చెప్పడం కొసమెరుపు.

# మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను పరిశీలించిన అధికారులు



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను మంగళవారం విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ బృందం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా క్లోరై నేషన్ రిజిస్టార్ తో పాటు వాటర్ రిజిస్టార్ అని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు నీటిని అపరిశుభ్రం కాకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ క్వాలిటీ బృందం అధికారులు మమత, గోపి, కృష్ణ, ఆర్ డబ్ల్యు ఏఈ ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ స్కూల్లో రోడ్డు భద్రత ఉత్సవాలు స్కూల్ పిల్లల్లో అవగాహన



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ముగ్గులు రంగులతో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించారు ఈ పోటీల్లో ఆరవ తరగతి ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి విద్యార్థులు పాల్గొని ముగ్గులు రంగులతో ట్రాఫిక్ సంబంధించిన వారికి తెలిసిన నైపుణ్యంతో స్కూల్ ఆవరణలోని గ్రౌండ్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ సంబంధించిన గుర్తులను అలంకరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రత గురించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యశోద మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు లక్ష్మయ్య యాదగిరి సుకన్య కమల మాధవి సుధారాణి త్రిజట ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందజేసిన టూ టౌన్ సిఐ



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఎవరైనా తమ మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నా లేదా ఎవరైనా దొంగిలించినా అధైర్య పడకుండా ఫిర్యాదు చేయాలని తద్వారా పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి పొందే అవకాశాలు ఉన్నాయన్నారు సిద్దిపేట టూ టౌన్ సిఐ ఉపేందర్. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ గజ్వేల్ నివాసి బిక్షపతి గత పదిహేను రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో తన ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసుకున్నాడని ఫోన్ నెంబర్,ఐఎమ్ఈఐ నంబర్ ను సిఈఐఆర్ పోర్టల్లో అప్లోడ్ చేశామని తెలిపారు.అందులో భాగంగా ఫోన్ దొరికిన వ్యక్తి వద్ద నుండి రికవరీ చేసి మంగళవారం తమ స్టేషన్ పరిధిలో సంబంధిత బాధితునికి అప్పగించామని చెప్పారు.కావున ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయినా ఆలస్యం చేయకుండా వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్)లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చుని,తద్వారా కోల్పోయిన ఫోన్లను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్ లు అమ్మితే కొనవద్దని సూచించారు.

# ప్రమాదాల నివారణకు చెట్లు తొలగింపు



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల నుంచి నర్సాపూర్ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ మేరకు మంగళవారం జాతీయ రహదారి పక్కన భారీగా పెరిగిన చెట్లను తొలగించారు. ప్రయాణికులకు వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలను చేపడుతున్నట్లు జిన్నారం సీఐ నయీముద్దీన్ పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా వచ్చిన కొమ్మలను చెట్లను తొలగింప చేశారు. కార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్ రెడ్డి, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### - రహదారి భద్రత సమిష్టి బాధ్యత - రోడ్ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి - రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి :జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రోడ్ ప్రమాదాల నివారణ కి అన్నీ రకాల భద్రత చర్యలను తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ భద్రత కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని... అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి.. ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.జిల్లా ఆరంభం అయ్యే దగ్గరి నుండి... ముగింపు ప్రాంతం వరకు... పోలీస్, నేషనల్



హై వే, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా ప్రమాదాలు తరుచూ జరుగుతున్న ప్రాంతాలను గత సమావేశాలు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని.. ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద



సూచిక లు, మలుపు ల వద్ద స్పీడ్ లిమిట్ సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు.జిల్లా మీదుగా వెళ్తున్న నేషనల్ హై వే ప్రధాన రహదారి మీద ఎక్కువ గా ప్రమాదాలు జరుగుతున్నాయని.. దీని పైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్ ప్రమాదాల పట్ల కాలేజ్ యాజమాన్యం యువత కి అవగాహన కల్పించాలన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని ట్రాఫిక్ ఉల్లంఘనలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ పై తనిఖీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలను రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా పరిరక్షిస్తున్నామని చెప్పారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా రవాణా శాఖ అధికారి,, మెదక్ మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని పోలీస్ యంత్రాంగం తరపున డీఎస్పీలు, సిఐలు, నేషనల్ హై వే , పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని మహదేవ్ పల్లి గ్రామనికి చెందిన పి.సంగయ్య కు సీఎం సహాయ నిధ చెక్కు9,000రూ మరియు సిర్గాపూర్ మండల మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని లంక తాండ గ్రామానికి చెందిన రాథోడ్ జానకిరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కు 50,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ అనిత గుండె రావు పాటిల్ శంకరయ్య స్వామి హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావుని కలిసిన కాజిపల్లి గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరుతూ జిన్నారం మండలం కాజిపల్లి గ్రామస్తులు మంగళవారం మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ని నగరంలో ఆయన నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎంపీకి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాభివృద్ధి పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకాలను అమలు పరచాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, రాజు, పాల్గొన్నారు.

# అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష గొప్పది

## మన భాషను మనం గౌరవించుకుందాం : మెదక్ ఎంపీ రఘునందన్ రావు



కౌడిపల్లి మేజర్ న్యూస్: అన్ని భాషలలో కెల్లా తెలుగు భాష గొప్పది మన భాషను మనం గౌరవించుకుందాం అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కౌడిపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో మంగళవారం నాడు



ఏర్పాటుచేసిన పట్లోరి బాలకిషన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమంలో మాట్లాడారు. మొదట గ్రామస్తులు ఘనంగా ఆహ్వానించిన తర్వాత ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రజల అభ్యున్నతికి కట్టబడిన ఎల్లప్పుడు ముందు ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. విద్యార్థులు వారి చదువు ఉన్నత స్థాయి కోసం సహకరించడానికి వచ్చినటువంటి పట్లోరి బాలకిషన్ రావు ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ ఊరు ఈ దేశం నాకేమిచ్చింది అనకుండా తనవంతు కృషి ఊరికి చేస్తున్నటువంటి వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పాఠశాలకు రెండు అదనపు గదులు ఇచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆంజనేయస్వామి



దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొని స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్, ఎం ఈ ఓ బాలరాజ్, గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, పట్లోరి ఫౌండేషన్ సభ్యులు బాలకృష్ణారావు, తిరుపతిరావు ,నిమ్మదిరావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేందర్, మండల బిజెపి అధ్యక్షులు రాకేష్, లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాలుష్య జలాలను సేకరించిన పి సి బి అధికారులు

## పరిశ్రమల జలాలతో కలుషితమైన మల్లెపల్లి చెరువు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మద్యం పరిశ్రమల నుండి వ్యర్థ జలా లు మల్లేపల్లి చెరువులోకి రావడం వల్ల చెరువులోని నీళ్లు కలుషితమైపోయాయి. నీళ్లు రంగు మారడంతో పాటు చెరువులో ఉన్న చెట్లు ఎండిపోయాయి. చెరువుకు ఇరువైపులా ఉన్న మల్లేపల్లి గోపులారం గ్రామాల ప్రజ లు కాలుష్య విడుదల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూముల్లో పంటలు కూడా పండడం లేదు గత కొన్ని సంవత్సరాల నుండి పరిశ్రమలు వెదజల్లే వ్యర్థ జలాల వల్ల పత్రికల్లో కథనాలు రాసిన స్థానిక ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అధికారులు నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా పి సి బి అధికారులు మల్లేపల్లి చెరువులో నుండి నీటి షాంపుల్స్ సేకరించి పరీక్షించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

పుల్కల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మండలంలోని చౌటకూర్,పెద్దారెడ్డిపేట్ మరియు గొంగ్లూర్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి పరిశీలించడం జరిగింది. పామ్ పౌండ్ పనులు మరియు బర్రెల షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. పామ్ పౌండ్ నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి పంట యొక్క దిగుబడి ఎక్కువగా వస్తుంది కాబట్టి రైతులందరూ పామ్ పౌండ్ నిర్మాణం చేపట్టాలని సూచించడం జరిగింది. గొంగ్లూర్ లో నిర్మిస్తున్న బర్రెల షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించి బర్రెలు కలిగి ఉన్న రైతులందరూ కూడా షెడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం మండలానికి 15 షెడ్లు లక్ష్యంగా ఇవ్వడం జరిగింది కాబట్టి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సింగూరు రెసిడెన్షియల్ కళాశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెలియజేయాలని సూచించడం జరిగింది. పాఠశాల పరిసరాలు, కిచెన్ మరియు డైనింగ్ హాల్ ప రిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల



పత్యేక అధికారి బాలరాజు, అసిస్టెంట్ పీడీ రాజు, ఏపీఓ సంతోష్,ఈసీ మహేశ్వర్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్,త్రిలోక్, మరియు పంచాయతీ కార్యదర్శులు సందీప్,సుమన్,మంజరేకర్ ఫీల్డ్ అసిస్టెంట్,అనురాధ,మల్లేశం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలలో చైనా మాంజను విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్సై నారాయణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు సూచించిన ఎస్సై నారాయణ, ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించిన,విక్రయించిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.మండల పరిధిలో ఎక్కడ ఏ గ్రామములో అయిన ఉన్న దుకాణాలలో చైనా, మాంజను అమ్మిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.
చట్టానికి కాదని దొంగతనంగా అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. సం క్రాంతి పండగ సందర్భంగా పతంగు లను చైనా మాంజ ధరలను ఉపయోగించి పాతంగు లను ఎగరవేసిన చర్యలు తీసుకుం టామన్నారు. చైనా మాంజను ఉపయోగించడంలో మనుషులతో పా టు ఆకాశములో ఎగిరే పక్షులకు కూడా ప్రమా దం పొంచి ఉంటుందన్నారు.చైనా మాంజ దారా లు తగిలి గత ఏడాది క్రితం ఎందరో ప్రాణా లను కోల్పోయిన విషయం పత్రికల్లో, టివిలల్లో చూసి తెలుసుకున్న విషయమే కాబట్టి ఈ సంవత్స రం చైనా,మాంజ బారిన పడి ప్రాణాలను కోలిపో వద్ద ని ఎస్సై నారాయణ విలేకర్ల సమావేశంలో తెలిపారు.

## విజయవంతంగా కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ పోటీలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మినీ స్టేడియంలో సిఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగుతుందన్నారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చెంది రెడ్డి నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మంగళవారం జరిగిన క్రికెట్ క్రీడా పోటీల ఫలితాల వివరాలు తెలియజేశారు.మొత్తం 8 జట్లు తల పడ్డాయని అందులో నాలుగు జట్లు తదుపరి పోటీలకు అర్హత సాధించాయని తెలిపారు. ముందుగా శివాజీ యూత్ %యా% రైస్ మిల్ టీం చిన్న గుండవెల్లి జట్లు తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన శివాజీ యూత్ 10 ఓవర్లలో 62/6 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన రైస్ మిల్ టీం చిన్న గుండవెల్లి 7.4 ఓవర్లలోనే 63/4 పరుగులతో లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధించింది.రైస్ మిల్ టీం చిన్న గుండవెల్లి 6 వికెట్ల తేడాతో గెలుపొందగా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ కనకరాజును వరించింది.రెండవ మ్యాచ్:- శ్రీ రాజా వారియర్స్ VS అంబేద్కర్ యూత్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన శ్రీ రాజా వారియర్స్ 10 ఓవర్లలో 69/6 పరుగులు చేసింది.లక్ష్య చేదనలో బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ యూత్ 10 ఓవర్లలో 62/7 పరుగులు చేసి ఓటమిపాలైంది.శ్రీ రాజా వారియర్స్ 7 పరుగుల తేడాతో గెలవగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పరశురాములు అందుకున్నారు.మూడవ మ్యాచ్:- వికెపి వారియర్స్ VS బుస్సాపూర్ యంగ్ స్టార్స్ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన వీకేపి వారియర్స్ 10 ఓవర్లలో 77/3 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన బుస్సాపూర్ యంగ్ స్టార్స్ 9.2 ఓవర్లలో 59/9 పరుగులకే పరిమితం అయింది. వీకేపి వారియర్స్ 18 పరుగుల తేడాతో గెలిచింది.ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తిరు దక్కించుకున్నాడు.నాలుగవ మ్యాచ్:-బోర్వెల్ రైడర్స్ VS వరాల సురేష్ కింగ్ సిటీ జట్ల మధ్య జరుగగా మొదటగా బ్యాటింగ్ చేసిన బోర్వెల్ రైడర్స్ 9.3 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 56 పరుగులు చేసింది.తర్వాత బ్యాటింగ్ చేసిన వరాల సురేష్ కింగ్ సిటీ కేవలం 7 ఓవర్లలోనే 59/3 పరుగులు చేసి వరాల సురేష్ కింగ్ సిటీ 7 వికెట్ల తేడాతో గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అర్జున్ దక్కించుకున్నాడు.అనంతరం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్న క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం గావించారు.
ఈ కార్యక్రమంలో విజయ్,శివ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ముక్కోటి ఏకాదశికి భక్తులకు ఆహ్వానం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలోని శ్రీవేంకటేశ్వర హరిహర క్షేత్రంలో 10 తేదీన ముక్కోటి ఏకాదశికి భక్తులకు ఆహ్వానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో హరిహర క్షేత్ర ఆలయ కమిటీ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రహదారి బాలాజీనగర్ లో ముక్కోటి ఏకాదశికి పట్టణ ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నామని ఈ నెల 10వ తేదిన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూర్తి సహాయ సహకారాలతో ముక్కోటి ఏకాదశికి ఆలయంలో శ్రీవెంకటేశ్వరున్ని ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ప్రాంగణంలో బైపాస్ రోడ్డులో జగ్గారెడ్డి సహకారంతో ప్రత్యేకంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో తోపాజి అనంతకిషన్ తో పాటు కౌన్సిలర్లు ఉదయభాస్కర్, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు అనిల్ కుమార్, శ్రీనివాస్, శివకుమార్, మధుసూదన్ రెడ్డి, అంజయ్య, వెంకటేశ్వరరావ్, విజయ్, శేఖర్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వైకుంఠనాథుని రథయాత్ర

సంగారెడ్డి మేజర్ న్యూస్ : డిసెంబర్ 16 నుండి ధనుర్మాసం ప్రారంభం అయినది. ఈ ధనుర్మాసం సందర్భంగా మన శ్రీ వైకుంఠపురంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 6 జనవరి (సోమవారం) నాడు శ్రీ వైకుంఠనాథుని రథయాత్ర, 10 జనవరి శుక్రవారం నాడు ముక్కోటి ఏకాదశి ( వైకుంఠ ఏకాదశి) అలాగే 13 జనవరి నాడు గోదా రంగనాథ కళ్యాణం మొదలగు కార్యక్రమాల గురించి వివరించడానికి జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మిత్రుల సమావేశము ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## గోకుల్ వేంకటేశ్వర హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : గోకుల్ వేంకటేశ్వర హాస్పిటల్లో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి శ్రీహరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా బీపి, షుగర్ టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వేణుమాధవ్ తో పాటు హాస్పిటల్ సీఈఓ సుజాత శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.




## పరామర్శ



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోనికల్హేర్ మండలం ఖానాపూర్ (కే) గ్రామానికి చెందిన చాకలి సాయిలు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి నాయకులు నర్స బాలరాజ్ ఉప్పరి మోహన్ వద్ల బ్రహ్మం హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిన్నారంలో ఐదు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.గ్రామపంచాయతీ పరిధిలో లోకల్ వాటర్ సమస్యతో స్థానికులు అల్లాడుతున్నారు. పట్టించుకునే నాధుడే లేడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యావసరాల నిమిత్తం నీరు అందించుటలో అధికారులు అశ్రద్ధ కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా బోరు మోటార్ రిపేర్ కు గురవడంతో పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

## పశువులకు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి

### జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్ రెడ్డి



మద్దూరు/మేజర్ న్యూస్ : పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మర్మాముల గ్రామ పంచాయతీ పరిధిలోని బంజరలో పశువులకు కృత్రిమ గర్భాధారణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే సీజనల్ వ్యాధులకు టీకాలు ఇస్తున్నామన్నారు. దాంతోపాటు గ్రామాల్లో పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందిస్తున్నామన్నారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకుంటే రోగాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ హరికిషన్, బైరాన్ పల్లి గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

### - మున్సిపల్ కమిషనర్ ఉమా



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆరో వార్డు లో శ్రీ కృష్ణ నగర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఈరోజు మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ ఉమా పర్యవేకించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండు రవి ఆర్పి సరళ వార్డు ఆఫీసర్లు గణేష్, నర్సింలు, లక్ష్మణ్ వార్డు ప్రజలను ఉద్దేశించి కమిషనర్ ఉమా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుంది అని ప్రజలను మరియు అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ కుల వృత్తి పై కేవలం నాయి బ్రాహ్మణులకే హక్కును కల్పించాలని నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మంజీరా నగర్ విద్యుత్ శాఖ యూనియన్ కార్యాలయాలో జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి రమేష్, కార్మిక శాఖ అధికారి యాదయ్య, మాజీ తాసిల్దార్ కిష్టయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్వాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షౌర వృత్తి అనేది వంశపారంపర్యంగా వస్తున్నదని అన్నారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు వృత్తిలోకి చొరబడి తమ పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు నాయి బ్రాహ్మణులు కులవృత్తి చేసుకుంటూ సమాజానికి సేవలందిస్తున్నారని అన్నారు. మనిషి పుట్టుక నుంచి చని పోయేంత వరకు నాయీ బ్రాహ్మణుడు లేనిది ఏ కార్యం జరగదన్నారు. రజక వృత్తిని ఇతరులు నిర్వహించరాదని ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసిందని, క్షౌరవృత్తిని కూడా ఆ జీవో పరిధిలోకి తీసుకురావాలన్నారు. కార్పొరేట్ సంస్థలను క్షౌర వృత్తిలోకి రాకుండా నియంత్రించి తమ కులవృత్తిని కాపాడి, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాంతం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రామ్, ముఖ్య సలహాదారులు సాయినాథ్, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు వీరన్న, వీరభద్ర అంజయ్య, మురళి, రవి, లక్ష్మణ్, మురళి, ప్రసాద్, చేర్యాల ఆంజనేయులు, పుల్కల్ అధ్యక్షులు హరీష్, చౌట్కూర్ అధ్యక్షులు గంగారం, సంగారెడ్డి మండల అధ్యక్షులు సాయినాథ్, కంది శ్రీకాంత్ మునిపల్లి నాగేష్, ఝరసంఘం సుభాష్, గుమ్మడిదల నర్సింలు, పటాన్చెరు రుకుమయ్య, సదాశివపేట్ రవి, కొండాపూర్ గోవర్ధన్, హత్నూర భిక్షపతి, లింగయ్య, మండల సభ్యులు శంకర్, రుక్మయ్య, వెంకటేశం, వట్టిపల్లి వీరయ్య, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణపై గీతంలో అంతర్జాతీయ సదస్సు



పటాన్ చెరు మేజర్ న్యూస్....గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ మరో అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు సమాయత్తమవుతోంది. 'ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమీకృత పోకడలు' అనే అంశంపై ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు, మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేది మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విశ్వవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి గౌరవనీయమైన విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఫార్మాస్యూటికల్, కెమికల్, బయోలాజికల్, హెల్త్ సైన్సెస్ లలో సమగ్ర పరిశోధనా పోకడల తాజా పురోగతులపై చర్చించనున్నట్టు తెలియజేశారు. ఆయా ప్రముఖుల వినూత్న ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి ఒక వేదికను రూపొందించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. సహజ, ఆరోగ్య శాస్త్రాలలో సమకాలీన పురోగతులు, సవాళ్లపై అమూల్యమైన అవగాహనను కల్పించడమే గాక, ఈ సదస్సులో ప్లీనరీ సెషన్ లు, కీలక ప్రసంగాలు, విశిష్ట నిపుణులతో చర్చలు ఉంటాయన్నారు. ప్రముఖ అంతర్జాతీయ వక్తలు అమెరికా (కాలిఫోర్నియా)లోని చాప్ మన్ విశ్వవిద్యాలయం ఫార్మసీ ప్రొఫెసర్ కీకావన్ పరంగ్, శ్రీలంకలోని వయాంబ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ ఎస్. జీవతయాపరన్, సింగపూర్ లోని నాన్యాంగ్ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గావో యోంగ్గుయ్, మలేషియాలోని అంతర్జాతీయ వైద్య విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ త్యాగరాజన్ మాధేశ్వరన్, అమెరికాలోని సైటోమ్ఎక్స్ థెరప్యూటిక్స్ కు చెందిన డాక్టర్ రాఘవ శ్రీరామనేని, క్రోయేషియాలోని రూడర్ బోస్కావిక్ ఇన్ స్టిట్యూట్, ఇన్ఫర్మేషన్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ కు చెందిన డాక్టర్ జురికా నోవాక్, దక్షిణ కొరియా చుంగ్ ఆంగ్ విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టర్ గంగరాజు గెడ్డ తదితరులు పాల్గొని, తమ నైపుణ్యాలను సదస్యులతో పంచుకుంటారని వివరించారు. యువ శాస్త్రవేత్తలు తమ పరిశోనలను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందేందుకు, ఉత్తమ పోస్టర్, బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్, గౌరవనీయమైన యంగ్ సైంటిస్ట్ అవార్డులతో సహా ప్రతిష్ఠాత్మక అవార్డుల కోసం పోటీపడేందుకు కూడా ఈ సమావేశం ఒక అద్భుత అవకాశంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్, హెల్త్ సైన్సెస్ లో సమగ్ర ధోరణులపై పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తున్నామని, ఎంపిక చేసిన పత్రాలను స్కోపస్-ఇండెక్స్డ్ జర్నల్ తో పాటు కాన్ఫరెన్స్ అబ్ స్ట్రాక్ట్ బుక్ లెట్ లో ప్రచురిస్తామని వారు తెలిపారు. అవసరమైన వారికి రోజువారీ అద్దె ప్రాతిపదికన వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పేర్ల నమోదు, రుసుము, ఇతర వివరాల కోసం డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ ఆశిష్ ఆర్ ద్వివేదిలను సంప్రదించాలని, లేదా %ష్టముశ్రీష్ట్రఘుతీవఅవజ్ష2025ఏష్ట్రఝఎ.వంబ% కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### : జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి



పుల్కల్ మేజర్ న్యూస్....ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ ఉమ్మడి మండలంలో నీ పలు గ్రామాలైన గొంగులూరు. చోటాకూర్. పెద్ద రెడ్డి పేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క రైతు తమ మూగజీవాలైన బర్రెల షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ ద్వారా డబ్బులను అందిస్తుందని అట్టి డబ్బులతో బర్రెలకు షెడ్లు నిర్మాణం చేసుకోవాలని ఆమె అన్నారు అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమ గ్రామాలలో ఫామ్ ఫౌండ్ నిర్మాణాలను చేపట్టాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందన్నారు కావున రైతులు తమ బర్రెల షెడ్లతోపాటు ఫామ్ ఫౌండ్ నిర్మాణాలు చేసుకోవాలని ఆమె సూచించారు అనంతరం సింగూరు రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను తనిఖీ చేశారు అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు పాఠశాల బాగోగులు ఎలా ఉన్నాయని విద్యా బోధన పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తున్నారా అని అంతేకాకుండా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు దీంతో విద్యార్థులు తమకు నాన్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు. అసిస్టెంట్ పీడీ రాజు ఏపీవో. సంతోష్ కుమార్. ఈసీ మహేశ్వర్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్. త్రీ లోక్ మరియు ఆయా గ్రామాల కార్యదర్శిలు సందీప్ సుమన్. మంజ రేకర్. మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు అనురాధ మల్లేశం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా చూడాలి

### -ఎన్.శంకర్, మండల విద్యాధికారి,



సదాశివపేట మేజర్ న్యూస్.... సదాశివపేట మండలంలో గల ముభారక్ పూర్ (బి) మరియు ఇశ్రీతాబాద్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముభారక్ పూర్ (బి) పాఠశాలలో విద్యార్థులకు తరగతి వారీగా కనీస సామర్థ్యాలు తెలుగు,ఇంగ్లీష్ చదివించి, వ్రాయించడం జరిగిందని మరియు చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ చాలా బాగా చదవడంతోపాటు, వ్రాశారని,చతుర్విధ ప్రక్రియలు చేయడం జరిగిందని తెలిపారు, ఇశ్రీతాబాద్ పాఠశాలలో విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు మమత, యూసుఫ్, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## మా జోలికి వస్తే ప్రాణాలు కూడా తీయడానికి సిద్ధం..?

**-ఇంకా ఎన్ని నాళ్ళు బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు**
**-ప్రభుత్వం మారిన మారని బిఆర్ఎస్ నాయకుల అక్రమ దందాలు**
**-ఉన్న వాస్తవాలను రాస్తే విలేకరులను సైతం బెదిరిస్తున్న మట్టి మాఫియా నాయకులు -మట్టి మాఫియా నాయకుల తీరు మారేది ఎప్పుడు -ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు -ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు**

పుల్కల్ మేజర్ న్యూస్.... పుల్కల్ మండల పరిధిలోని తార్దాన్ పల్లి గొంగులూరు. గంగోజీపేట్ తదితర గ్రామాల నుండి రాత్రి వేళల్లో ప్రభుత్వ భూముల్లో నుంచి తమ స్వార్థ ప్రయోజనాల కోసం సంగారెడ్డి. ఎమ్మెన్నార్ ఆసుపత్రి పక్కనగల ఇటుక బట్టీలకు పుల్కల్ ఉమ్మడి మండలం నుండి కొందరు దళారులు స్వార్థ ప్రయోజనాల కోసం విలువైన ప్రభుత్వ భూముల్లో నుంచి భారీ ఎత్తున రాత్రి వేళల్లో సుమారు 50 నుండి 90 దంపర్ల ద్వారా అట్టి ఇటుక బట్టీలకు మట్టిని సరఫరా చేస్తున్నారు ఒక్కొక్క డంపర్ కు సుమారు 8 వేల నుండి పదివేల వరకు విక్రయించి ఇక్కడి దళారులు అనునిత్యం లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు ఇదేంటని ఎవరైనా విలేకరి ప్రశ్నిస్తే నీవు ఎవరవు మా బండ్లను ఆపే అర్హత లేదు మీరు ఎక్కువ మాట్లాడితే అదే డంపర్లా టైర్ల కింద వేసి తొక్కిస్తాం అధికారులకు మమ్ముళ్ళు ఇస్తున్నాం వల్లే అపరు అంటూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపేందుకు పాత్రికేయులు ఉన్న నిజాలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు అంతేకాకుండా నిజాలను నిర్భయంగా రాసే విలేకరులను బెదిరించడం సరికాదన్నారు అంతేకాకుండా ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి స్పందించి పాత్రికేయులను బెదిరిస్తున్న అక్రమ మట్టి దారులపై కఠిన చర్యలు తీసుకొని



వారిపై కేసులు నమోదు చేయాలని పలువురు గ్రామ-స్తులు కోరుతున్నారు లేనియెడల పాత్రికేయులపై ఎలాంటి ఘటనలు జరిగినా ఈ మట్టి మాఫియా నాయకులే పూర్తి బాధ్యత వహించాలని వారన్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా



స్పందించి ఈ అక్రమా మట్టి రవణాను అరికట్టాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వందలాది మంది బోరు బావులు ఉన్న తమ రైతులు తమ బోర్లు నీరు పోయాక తమ కుటుంబ పోషణ ఎలా కొనసాగించాలని పలు గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున అధికారులు వెంటనే అప్రమత్తమై అక్రమ మట్టి వ్యాపారాన్ని నిలిపివేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు లేనియెడల అన్ని గ్రామాల రైతులము ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయా గ్రామాల రైతులు గ్రామస్తులు అన్నారు కావున జిల్లా కలెక్టర్ ఇట్టి అక్రమ మట్టి వ్యాపారం పై ఉక్కు పాదం మోపాలని రైతులు కోరుతున్నారు లేనియెడల తమకు మరణమే శరణ్యమని పలు గ్రామాల రైతులు కన్నీరు పెట్టుకున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి ఈ అక్రమ మట్టి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేసి వారికి కర్మగారాలకు పంపించాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

◆ తహసిల్దార్ లు, ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులులతో కలెక్టర్ సమీక్ష. ◆ గ్రామాలలో రెవెన్యూ అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగేట్లు చూడాలి. ◆ అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు . ◆ ఫిర్యాదులు రాకకుండా గ్రామ సభల్లో చర్చించి లబ్ధిదారుల ఎంపిక చేయాలి. ◆ కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో బస్తీ దావఖానా, అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ఏర్పాటు చేయాలి.




సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి:-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగతవిచారణ జరిపి,గ్రామసభలలో చర్చించిలబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో, జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులు ఇచ్చారు, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామ-సభలు నిర్వహించి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే



లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తయి ఎలా అధికారులు చూడాలన్నారు.జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు . డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ. చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలి

## ధరణి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానం నిలపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తాసిల్దార్లను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ పారదర్శక పాలన పై ధరణి,ల్యాండ్ కే సులు, కోర్టు కేసులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఫారెస్ట్ భూ సమస్యలు, సంబంధిత అంశాలపై తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో




పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు.ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, సంబంధిత తాసిల్దార్లు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి మేజర్ న్యూస్ : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గెజిటెడ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు, డా" వైద్యనాథ్, డా" సంతోష్ కుమార్, సహాధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు శ్రీవాణి, పర్వతాలు, సాయిబాబా, ఐనేష్, సహాయ కార్యదర్శి రాజారెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి సురేష్, ఈసీ మెంబర్లు హలావత్ అంజ్య, వినయ్ కుమార్, తదితర సంఘ నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో

## భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించినలి : ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి




గజ్వేల్ మేజర్ న్యూస్ : భద్రాచల దేవస్థానం ఈనెల 10న ఘనంగా నిర్వహించే వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)కి సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలు, శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆవిష్కరించారు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గత 26సంవత్సరాల నుండి నిర్విరామంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించి నేడు భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి కరపత్రాలను, గోడ పత్రికలను ప్రతి సంవత్సరం పంపించడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. రాముని సేవకే అంకితమైన గొప్ప రామభక్తుడు అని కొనియాడారు. మూడు కోట్ల ఏకాదశులతో సమానమే ఈ ముక్కోటి ఏకాదశి అని అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఉత్తర ద్వారా దర్శనం వల్ల కోటిపుణ్యాల ఫలితం కలుగుతుందన్నారు. రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా భద్రాచల దేవస్థానం గుర్తించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్ర, దూబకుంట మైత్రాములు, రాచకొండ శ్రీనివాస్, కుమ్మరి మల్లేశం, బయ్యారం నర్సింలు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ పై విద్యార్థులకు

## అవగాహన కల్పించిన ఎస్సై నారాయణ




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో మంగళవారం నాడు స్థానిక ఎస్సై నారాయణ విద్యార్థులతో రోడ్డు సేఫ్టీ, నియమా నిబంధనాలను ఎలా పాటించాలో వివరించడం జరిగింది. అంతేకాకుండా రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు అప్రమత్తంగా ప్రయాణం చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు దాటే ముందు క్రాసింగ్ ఉన్నచోటే దాటాలన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్, తెలుసుకోవాలన్నారు. వాహనాలకు లైసెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. ఇన్సూరెన్స్ లేకుంటే ప్రమాద భీమను పొందలేరన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు.

## ట్రాఫిక్ రూల్స్ లకు సంబంధించిన చిత్రపటాలను ముగ్గుల రూపంలో వేసి అందరినీ ఆకట్టుకున్న విద్యార్థినీలు




కౌడిపల్లి మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఈ రోజు మండల ప రి ధి, లో ని వెల్మకన్న ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలు ట్రాఫిక్ రూల్స్ లకు సంబంధించిన చిత్రపటాలను ముగ్గుల రూపంలో వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు , నాగేంద్ర ప్రసాద్, జానీ,సింహాచలం,రాజేష్,వెంకటేష్,మౌనిక ఉన్నారు.